
చొప్పదండి సాయిబాబా ఆలయం ఆవరణలో బతుకమ్మ వేడుకలు


హుజూరాబాద్‌లో..


గంగాధర: ఢిల్లీ సీఎంతో తాడిజర్రి ఒగ్గుడోలు కళాకారులు

పోయిరా గౌరమ్మా..

సాక్షినెట్‌వర్క్: చొప్పదండి, హుజూరాబాద్, మానకొండూర్, హుస్నాబాద్ నియోజకవర్గాల్లో సోమవారం సద్దుల బతుకమ్మ వేడుకలు అంబరాన్నంటాయి. మహిళలు తీరొక్క పూలతో బతుకమ్మను పేర్చి గ్రామ కూడళ్లు, చెరువు, కుంటలు, ప్రధాన మైదానాల్లో ఆడిపాడారు. పోయిరా గౌరమ్మా అంటూ నిమజ్జనం చేశారు. హుజూరాబాద్ మున్సిపల్‌శాఖ ఆధ్వర్యంలో ప్రత్యేక ఏర్పాట్లు చేశారు. ఎమ్మెల్యే పాడి కౌశిక్‌రెడ్డి దంపతులు హాజరై పూలను పూజించే పండుగ తెలంగాణకే సొంతమని, పండుగ జరుపుకోవడం ఆనందంగా ఉందన్నారు. కాంగ్రెస్ పార్టీ హుజూరాబాద్ నియోజకవర్గ ఇంచార్జి వొడితెల ప్రణవ్ మహిళలకు శుభాకాంక్షలు తెలిపారు. జమ్మికుంట పట్టణంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాల మైదానం, కొత్తపల్లి, ధర్మారం, నాయిని చెరువు, హౌజింగ్ బోర్డు కాలనీల వద్ద మున్సిపల్ కమిషనర్ ఎండీ అయాజ్ ప్రత్యేక ఏర్పాట్లు చేశారు. ఎమ్మెల్సీ బల్మూరి వెంకట్ మహిళలకు బతుకమ్మ పండుగ శుభాకాంక్షలు తెలిపారు. జమ్మికుంట టౌన్ సీఐ రామకృష్ణ బందోబస్తు నిర్వహించారు. తెలుగు స్టూడెంట్ అసోసియేషన్ ఆఫ్ ఢిల్లీ, తెలంగాణ టూరిజం సంయుక్త ఆధ్వర్యంలో ఢిల్లీలోని రాంజాస్ కళాశాల మైదానంలో నిర్వహించిన బతుకమ్మ వేడుకల్లో గంగాధర మండలం తాడిజర్రి గ్రామానికి చెందిన ఒగ్గుడోలు కళాకారులు పాల్గొన్నారు. కళాకారులు ప్రదర్శనతో ఆకట్టుకోగా ఢిల్లీ సీఎం రేఖా గుప్తా కళాకారులను అభినందించారు.


శంకరపట్నం: తాడికల్ అండర్‌పాస్ బ్రిడ్జి కింద బతుకమ్మ ఆడుతున్న మహిళలు


గన్నేరువరం: ఖాసీంపేటలో..


జమ్మికుంట: నాయిని చెరువు వద్ద..


జమ్మికుంట: ప్రభుత్వ డిగ్రీ కళాశాల మైదానంలో..


మానకొండూర్‌లో...


రామడుగు: బతుకమ్మ వేడుకల్లో మాజీ జెడ్పీటీసీ వీర్ల కవిత


రామడుగు: ఆరుఫీట్ల బతుకమ్మతో వెలిచాల గ్రామస్తులు


రామడుగు: వెదిర గ్రామ చావడి వద్ద


రామడుగు: గోపాల్‌రావుపేటలో ...


గంగాధర: మధురానగర్ చౌరస్తాలో..


హుజూరాబాద్‌రూరల్: చెల్పూర్‌లో బతుకమ్మలతో మహిళలు


జమ్మికుంట: శుభాకాంక్షలు తెలుపుతున్న ఎమ్మెల్సీ బల్మూరి వెంకట్


హుజూరాబాద్: మాట్లాడుతున్న ఎమ్మెల్యే పాడి కౌశిక్‌రెడ్డి


శంకరపట్నం: కన్నాపూర్‌లో


చిగురుమామిడి: సుందరగిరిలో..


హుజూరాబాద్: బతుకమ్మతో వొడితెల ప్రణవ్



చొప్పదండి: ఇటీవల కురిసిన వర్షాలకు పట్టణంలోని శివకేశవాలయం వెళ్లే దారి బురదమయంగా మారింది. దీంతో భక్తులు రోడ్డుపై నడవడానికి ఇబ్బంది పడుతున్నారు. సంబంధిత అధికారులు స్పందించి మరమ్మతు చేయించాలని భక్తులు కోరుతున్నారు.

సమస్య పరిష్కారానికి సంప్రదించాల్సిన అధికారి
నాగరాజు, మున్సిపల్ కమిషనర్, చొప్పదండి సెల్: 90325 38877

వాట్సాప్ చేయండి

మీ ప్రాంతంలో ఉన్న సమస్యను, దానికి సంబంధించిన ఫొటోను మాకు వాట్సాప్‌లో షేర్ చేయండి. ఆ సమస్య ఎప్పటి నుంచి ఉందో రాయండి. వాటిని ప్రచురించి సమస్య పరిష్కారానికి 'సాక్షి' కృషి చేస్తుంది.

మా ఫోన్ నంబర్లు: 9393557752, 9848408781, 8790144227





తీగచెట్టు, పిచ్చి మొక్కల తొలగింపు

సాక్షి స్పందన

గన్నేరువరం: గన్నేరువరం నుంచి ఖాసీంపేట వెళ్లే రోడ్డు పక్కన విద్యుత్ స్తంభాలకు తీగ చెట్టు అల్లుకుంటూ తీగల వరకు వెళ్లిందని సోమవారం 'సాక్షి' దినపత్రికలో వాట్సాప్ కథనం ప్రచురితమైంది. స్పందించిన విద్యుత్‌శాఖ అధికారులు తీగ చెట్టు, ఇతర పిచ్చి మొక్కలను సిబ్బందితో తొలగించారు.

రోడ్డుపై నీరు.. తప్పని తిప్పలు

చొప్పదండి: అసలే కాలువపై వంతెన.. ఆపై తారు రోడ్డు నిర్మాణం.. రోడ్డుపై నిలిచిన నీరుతో ప్రయాణికుల అవస్థలు.. ఇది మండల కేంద్రం నుంచి మంగళపల్లి వెళ్లే తారు రోడ్డు దుస్థితి. ఎస్సారెస్పీ కాకతీయ కాలువపై అర్ధ దశాబ్దం క్రితం చొప్పదండి శివారులోని మంగళపల్లి రోడ్డులో వంతెనను నిర్మించారు. 2 దశాబ్దాల క్రితం ఈ దారిలో తారు రోడ్డు వేశారు. గతంలో వంతెన పైభాగంలో తారు ఉండేది కాదు. కొన్నేళ్లుగా రోడ్డు మరమ్మతు చేసినా, రోడ్డుపై కొత్తగా తారు వేసినా వంతెనపై కూడా తారు వేస్తూ వస్తున్నారు. రెండేళ్ల క్రితం వంతెనపై నీరు నిలుస్తుండడంతో కొత్తగా రోడ్డు వేశారు.



తాజాగా వేసిన తారు రోడ్డుపై కూడా ప్రతీ వర్షాకాలంలో రోజుల తరబడి నీరు నిలుస్తోంది. కాంట్రాక్టరు రోడ్డు వేసినప్పుడు పర్యవేక్షణ లేకే ఈ దుస్థితి తలెత్తుతోందని ప్రయాణికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.


పూజలు చేస్తున్న ఎమ్మెల్సీ బల్మూరి వెంకట్


జమ్మికుంటలో బీజేపీ జిల్లా అధ్యక్షుడు కృష్ణారెడ్డి

దుర్గాదేవికి ప్రత్యేక పూజలు

వీణవంక: మండలంలోని మామిడాలపల్లి గ్రామంలో ఎమ్మెల్సీ, టీపీసీసీ ఉపాధ్యక్షుడు బల్మూరి వెంకట్ పర్యటించారు. మొదట హనుమాన్ ఆలయంలో నెలకొల్పిన దుర్గామాత విగ్రహానికి ప్రత్యేక పూజలు చేశారు. బస్టాండ్ ప్రాంతంలో నిర్వహించిన బతుకమ్మ వేడుకల్లో పాల్గొన్నారు. కార్యక్రమంలో చింతల శ్యాంసుందర్ రెడ్డి, తాళ్లపల్లి తిరుమలేష్, పింగిలి లక్ష్మారెడ్డి, గుండేటి మహేష్, వంగ రమేష్, గుండేటి సుధాకర్, సింగర్ వేణినరేష్, ఎడ్ల సురేందర్ రెడ్డి, కంబాల రమేష్ తదితరులున్నారు.

జమ్మికుంట: పట్టణం, మండలంలోని ఆయా గ్రామాల్లో దుర్గామాత మండపాల వద్ద శరన్నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా అర్చకులు ప్రత్యేక పూజలు చేశారు. 24వ వార్డులో రాజేశ్‌ఠాగూర్, రాకేశ్‌ఠాగూర్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన దుర్గామాతను బీజేపీ జిల్లా అధ్యక్షుడు గంగాడి కృష్ణారెడ్డి దర్శించుకొని మొక్కులు చెల్లించుకున్నారు. అనంతరం మహా అన్నదానం నిర్వహించారు.

శ్రీసీతారామచంద్రస్వామి ఆలయంలో..

చొప్పదండి: మండలంలోని గుమ్లాపూర్ శ్రీసీతారామచంద్రస్వామి ఆలయంలో సోమవారం సినీ ప్రముఖులు పూజలు చేశారు. హనుమాన్, మిరాయ్ చిత్రాల మ్యూజిక్ డైరెక్టర్ గౌరహరి, దళారి చిత్రదర్శకుడు కాచిడి గోపాల్‌రెడ్డి గ్రామంలో పర్యటించి ఆలయంలో పూజలు నిర్వహించారు. ఆలయ చైర్మన్ వెంకట్‌రెడ్డి వారిని ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో సభ్యులు రఘుపతిరెడ్డి, విజయ్ కుమార్, రాజశేఖర్ గౌడ్, భూపతిరెడ్డి, సత్యం, మండల లక్ష్మయ్య, మల్లయ్య, మండల రవీందర్, కుర్మాచలం రత్నాకర్, తదితరులు పాల్గొన్నారు.


పూజలు చేస్తున్న మ్యూజిక్ డైరెక్టర్ గౌరహరి, దర్శకుడు గోపాల్ రెడ్డి

క్లుప్తంగా

కరపత్రం ఆవిష్కరణ


కరపత్రం ఆవిష్కరిస్తున్న ఉత్సవ సమితి సభ్యులు

చొప్పదండి: విజయదశమిని పురస్కరించుకొని పట్టణంలోని క్రీడా మైదానంలో నిర్వహించే రాంలీలా ఉత్సవాన్ని పట్టణ ప్రజలు విజయవంతం చేయాలని ఉత్సవ సమితి అధ్యక్షుడు కటుకం మహేశ్ కోరారు. సోమవారం ఉత్సవ సమితి సభ్యులు రాంలీలా కరపత్రం ఆవిష్కరించారు. అనంతరం నిర్వహించిన సన్నాహక సమావేశంలో మాట్లాడారు. ఉత్సవానికి ముఖ్య వక్తగా జాతీయ సాహిత్య పరిషత్ రాష్ట్ర అధ్యక్షుడు డాక్టర్ వడ్లూరి ఆంజనేయరాజు, ముఖ్య అతిథులుగా మిరాయ్ మ్యూజిక్ డైరెక్టర్ గౌరహరి, రామబాణం సంధించడానికి సిద్ధార్థ సంస్థల చైర్మన్ దాసరి శ్రీపాల్‌రెడ్డి విచ్చేస్తున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో కృష్ణ, సత్యనారాయణ, మునీందర్, రమేశ్, ఇంద్రసేనారెడ్డి,సాంబయ్య, మహేశ్ పాల్గొన్నారు.

తాగునీటి సదుపాయం

హుజూరాబాద్: పట్టణంలోని మారుతినగర్‌కు చెందిన జర్నలిస్ట్ నిమ్మటూరి సాయికృష్ణ తల్లి రాజేశ్వరి జ్ఞాపకార్థం బతుకమ్మ ఆడే ప్రాంతంలో తాగునీటి సదుపాయం కల్పించారు. మున్సిపల్ కమిషనర్ కిమ్సారపు సమ్మయ్య మాట్లాడుతూ.. బతుకమ్మ ఆడే మహిళలకు ఆరేళ్లుగా తాగునీటి సదుపాయం ఏర్పాటు చేయడం అభినందనీయమన్నారు. మున్సిపల్ మాజీ వైస్ చైర్‌పర్సన్ నిర్మల శ్రీనివాస్, మాజీ కౌన్సిలర్ తాళ్లపల్లి శ్రీనివాస్, బీఆర్‌ఎస్ నాయకులు తులసి లక్ష్మణమూర్తి, మున్సిపల్ సిబ్బంది, శానిటరీ ఇన్‌స్పెక్టర్ కిరణ్, ప్రతాపరాజు, వెంకట్రాజం, కిరణ్, వెంకటేష్, కిషన్, అరవింద్, హరీశ్ తదితరులు పాల్గొన్నారు.

మురుగునీరు పోదు.. శాశ్వత పరిష్కారం లేదు



చిగురుమామిడి: మండలంలోని చిన్నముల్కనూర్‌లో హుస్నాబాద్-కరీంనగర్ ఆర్‌అండ్‌బీ రోడ్డు పక్కన బీసీకాలనీ నుంచి వచ్చే మురుగునీరు ఎటూ వెళ్లే మార్గం లేక నిల్వ ఉంటోందని, దీంతో దోమలు, ఈగలు వృద్ధిచెంది రోగాల బారినపడుతున్నామని కాలనీవాసులు వాపోతున్నారు. ఏడాదిగా సంబంధిత అధికారులు పట్టించుకోవడంలేదని ఆరోపిస్తున్నారు. ఓ ఇంటి యజమాని మురుగునీరు వెళ్లకుండా అడ్డుకుంటున్నాడని, అధికారులు సమస్యకు శాశ్వత పరిష్కారం చూపడంలేదని, మాజీ సీఎం కేసీఆర్ దత్తత గ్రామంలో సమస్యలు పరిష్కారానికి నోచుకోకపోవడంలేదని విమర్శిస్తున్నారు. ఇప్పటికైనా రాష్ట్ర రవాణా, బీసీ సంక్షేమశాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ స్పందించాలని కోరుతున్నారు. ఏటా వర్షాకాలంలో పాదాచారులు, వాహనదారులు ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు.


మరమ్మతు పనులు చేయిస్తున్న నాయకులు


గుంతలో దిగబడిన లారీ

తాత్కాలిక మరమ్మతు చేసినా..

గన్నేరువరం: ఇటీవల కురిసిన వర్షాలకు మండలంలోని చెరువు, కుంటలు అలుగు పారుతున్నాయి. గన్నేరువరం నుంచి కరీంనగర్ వెళ్లే ప్రధాన రహదారి జంగపల్లి కల్వర్టుకు మరమ్మతు పనులు చేపట్టారు. వరదల కారణంగా లోలెవల్ కల్వర్టు ధ్వంసమైంది. ప్రయాణికులు, వాహనదారులు రాకపోకలకు ఇబ్బంది పడుతుండటంతో పాటు ప్రమాదాలకు గురయ్యారు. స్పందించిన ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ సొంత డబ్బులు కేటాయించి తాత్కాలిక మరమ్మతు పనులు చేపట్టాలని ఆదేశించారు. దీంతో కాంగ్రెస్ పార్టీ నాయకులు జేసీబీ సహాయంతో కల్వర్టుపై ఉన్న తారురోడ్డును తొలగించి పైపులు వేసి మట్టి పోశారు. ఆదివారం కాంగ్రెస్ నాయకులు పైపులు వేసి తాత్కాలిక మరమ్మతులు చేయగానే సోమవారం గ్రానైట్ లారీ దిగబడింది. ఓ వ్యక్తి గుండెపోటుకు గురికాగా తీసుకువెళ్లడానికి వచ్చిన అంబులెన్స్ వేరే దారిగుండా వెళ్లాల్సివచ్చిందని స్థానికులు తెలిపారు.

ఎమ్మెల్యేకు ఘన స్వాగతం




చొప్పదండి: ఆస్ట్రేలియాలో నిర్వహించిన బతుకమ్మ వేడుకల్లో పాల్గొని స్వదేశానికి చేరుకున్న ఎమ్మెల్యే మేడిపల్లి సత్యంకు మండలంలోని కాంగ్రెస్ నాయకులు సోమవారం ఘన స్వాగతం పలికారు. శంషాబాద్ ఎయిర్‌పోర్టులో పుష్పగుచ్ఛం అందించారు. కార్యక్రమంలో పార్టీ మండల అధ్యక్షుడు శ్రీనివాస్‌రెడ్డి, మాజీ ఎంపీపీ భూమారెడ్డి, ఏఎంసీ వైస్ చైర్మన్ రాజేందర్, చందుగౌడ్, సుధాకర్‌గౌడ్, పెరుమాండ్ల గంగయ్యగౌడ్, పురం రాజేశం, నిజానపురం చందు, అశోక్, తదితరులు పాల్గొన్నారు.

'పండుగపూట పస్తులు'

తిమ్మాపూర్: గ్రామాలను పరిశుభ్రంగా ఉంచడంలో పారిశుద్ధ్య కార్మికులది కీలక పాత్ర, ఆరోగ్యాన్ని లెక్కచేయకుండా పనిచేస్తారు. కానీ కాంగ్రెస్ ప్రభుత్వం కార్మికులకు సక్రమంగా వేతనాలు చెల్లించడం లేదని బీఆర్‌ఎస్ సీనియర్ నాయకుడు, మన్నెంపల్లి మాజీ ఉప సర్పంచ్ పొన్నం అనిల్‌గౌడ్ ఆవేదన వ్యక్తం చేశారు. బతుకమ్మ, దసరా పండుగలకు కార్మికులు దూరంగా ఉండాల్సిన పరిస్థితి వచ్చిందన్నారు. సర్పంచుల పదవీకాలం ముగిసి రెండేళ్లు కావొస్తున్నా ఎన్నికలు నిర్వహించడంలేదని, గ్రామాల్లో అభివృద్ధి కుంటుపడిందని, వేతనాలు లేక కార్మికుల కుటుంబాలు పస్తులుండాల్సి వస్తుందని, ప్రభుత్వం వేతనాలు చెల్లించాలని డిమాండ్ చేశారు.

చిగురుమామిడికి విశ్వకర్మ చైతన్యయాత్ర



చిగురుమామిడి: కరీంనగర్ నుంచి ప్రారంభమైన విశ్వకర్మ చైతన్యయాత్ర సోమవారం చిగురుమామిడికి చేరుకుంది. విశ్వకర్మ నాలెడ్జ్ సెంటర్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న యాత్రకు విశ్వబ్రాహ్మణ సంఘం చిగురుమామిడి మండల అధ్యక్షుడు రాజ్‌కుమార్ ఆధ్వర్యంలో నాయకులు స్వాగతం పలికారు. అనంతరం యాత్ర కు నేతృత్వం వహిస్తున్న పుష్పగిరికి మండలంలోని విశ్వకర్మల సమస్యలను వివరించారు. సంఘం మండలఖ ప్రధానకార్యదర్శి సదాచారి, గౌరవాధ్యక్షుడు మల్లేశం, ఉపాధ్యక్షుడు బాలకృష్ణాచారి, కోశాధికారి వేణుమాధవ్, నాయకులు రాజేందర్, సాంబయ్య, రాజమౌళి, రమేశ్, చిరంజీవి పాల్గొన్నారు.